తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

మంగళవారం 9 ఆగస్టు 2022 | 8 పేజీలు

## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా



కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని కలిసి స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా లేఖను సమర్పించారు. వెంటనే రాజగోపాల్‌రెడ్డి రాజీమానాను స్పీకర్ ఆమోదించారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామాకు ఆమోదం తెలిపినట్లు స్పీకర్ కార్యాలయం అధికారికంగా ప్రకటన విడుదల చేయడంతో మునుగోడు ఉప ఎన్నిక అనివార్యమైంది.

# కేసీఆర్ గడీలను బద్దలు కొడతాం

## నక్కలగూడెం, శివన్నగూడెం ప్రాజెక్టులు ఎన్నాళ్లకు పూర్తి చేస్తారో చెప్పాలి

### ఉప ఎన్నికల లబ్ధి కోసమే గట్టుప్పల్ మండల ప్రకటన

### - చౌటుప్పల్ ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్

చౌటుప్పల్‌లో రోడ్‌షోలో ప్రసంగిస్తున్న బండి సంజయ్..



**చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

నిధులు, నీళ్లు, నియామకాలు అన్న నినాదంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసిఆర్ కుటుంబ పాలనతో అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, భారత రాజ్యాంగాన్ని అవమానపర్చి కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆరోపించారు. మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఐదో రోజు చేపట్టిన పాదయాత్ర సోమవారం రాత్రి చౌటుప్పల్‌కు చేరింది. ఈ సందర్భంగా పట్టణంలో చిన్నకొండూరు రోడ్డు నుంచి జాతీయ రహదారి వరకు రోడ్‌షో నిర్వహించారు. అనంతరం చిన్నకొండూరు చౌరస్తాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ నీతి అయోగ్ సమావేశానికి సిఎం కేసిఆర్ వెళ్లకుండా బహిష్కరించిన తీరును ఆయన తప్పుబట్టారు. రాష్ట్రంలో అత్యంత అవినీతి పరుడు కేసిఆర్ అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు వస్తాయని బయపడ్డారని, ప్రజలపై శ్రద్ధతో కాకుండా రాజకీయ లబ్ది కోసమే గట్టుప్పల్ మండలాన్ని ప్రకటించారని విమర్శించారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో మునుగోడు నియోజవకర్గ అభి వృద్ధి కోసం ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. ఈ ప్రాంతంలో విచ్చల విడిగా కెమికల్ పరిశ్రమలు ఏర్పాటు చేసు కోవడానికి అనుమతులు ఇచ్చారని, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం లేదన్నారు. ఫార్మా కంపెనీల అధినేత వద్ద పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని రాజ్యసభ ఇచ్చారని ఆరోపించారు. రూర్బన్ మిషన్ పథకం కింద గ్రామాల్లో అభివృద్ధికి కేంద్రం నిధులు వెచ్చిస్తుందన్నారు. కేసిఆర్ మునుగోడు ప్రజల సమస్యలను ఎప్పుడు పట్టిం చుకోలేదన్నారు. ఫ్లోరైడ్ నీళ్లతో ఇబ్బంది పడుతున్నా మునుగోడు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్న హామీ ఏమైందన్నారు. మోడీ ప్రభుత్వం రైతులకు ఏడాదికి రూ.40 వేల సబ్సీడి రూపంలో లబ్ది చేకూరుస్తుందన్నారు. కేసిఆర్ రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడన్నారు. రాష్ట్రాన్ని దోచు కుని దాచుకున్న డబ్బుతో ఉప ఎన్నికల్లో కేసిఆర్ వస్తారన్నారు. మునుగోడులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి గెలుస్తుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కేసిఆర్ నియంతృత్వ పోకడలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమౌతుందని, మోడీ సంక్షేమ పథకాలపై ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు. నక్కలగూడెం, శివన్నగూడెం ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తారో సిఎం కేసిఆర్ ఈ ప్రాంత ప్రజ లకు తెలపాలన్నారు. సాగునీటి వనరులు లేని మునుగోడు నియోజకవర్గంకు నక్కలగండి ద్వారా సాగునీరు తీసుక ువస్తామని చెప్పిన కేసిఆర్ ఎందుకు తీసుకురావడం లేన్నారు. కుర్చీ వేసుకుని నక్కలగండి ప్రాజెక్టు పూర్తి చేస్తామన్న హామీ ఏమైందన్నారు. ఆర్ అండ్ ఆర్ అమలు చేయకుండా శివన్నగూడెం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్ట పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పరిహారం అడుగుతే ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ పాదయాత్రలో పాదయాత్ర ప్రముఖ్, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, సహ ప్రముఖ్ టి.వీరేందర్, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, సంగప్ప, రాణి రుద్రమారెడ్డి, జిట్టా బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్వాయి రజని, బండారు శృతి, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ నాయకులు కడగంచి రమేష్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, దోనూరి వీరారెడ్డి, రామనగోని శంకర్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, బండ మీది మల్లేశం, జిల్లా నాయకులు దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బాతరాజు సత్యం, మునగాల తిరుపతిరెడ్డి, రిక్కల సుధార్‌రెడ్డి, యాదయ్య, కృష్ణ, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఎడ్ల నవీన్‌రెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్, తేలుకుంట్ల శ్రీకాంత్, దిండు భాస్కర్, మర్రి మహేందర్‌రెడ్డి, వెంకటేశం, కాసుల వెంకటేశం, పోలోజు భస్కర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వనం ధనుంజయ్య, భిక్షమాచారి

# నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా వినయ్‌కృష్ణారెడ్డి

## సూర్యాపేట నుండి నల్లగొండ జిల్లాకు బదిలీ



**నల్లగొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిని నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన పాటిల్ బదిలీ కావడంతో అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ ఇంతకాలం కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

# సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

**నల్లగొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ(సిఎంఆర్) ప్రక్రియ వేగవంతం చేసి నిర్ధేశిత గడువు ఆగస్టు 31లోగా పెండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నల్లగొండ ఎఫ్‌సిఐ గోదాంను సందర్శించి మిల్లర్ల నుండి ఎఫ్‌సిఐకి సిఎంఆర్ డెలివరీ తీరు పరిశీలించారు. మిల్లర్లు ఎఫ్‌సిఐకి సిఎంఆర్ డెలివరీ, ఎఫ్‌సిఐ స్వీకరణ వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డిఎం నాగేశ్వర్‌రావు, సహాయ పౌరసరఫరాల అధికారి నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :**



దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను ఈ నెల 8 నుండి 22వ తేది వరకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం విద్యాశాఖ, పోలీస్, ఆర్టిఒ, మున్సిపల్, ప్రయివేట్ పాఠశాలల యాజవన్యాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ 9 రోజుల్లో గాంధిజి సినిమాను చూపించేందుకు 9 థియేటర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. తొమ్మిది రోజుల్లో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల పిల్లలకు మహాత్మా గాంధి సినిమా చూపేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి, సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సినిమా ఉదయం 10 గంటల నుండి 1.15 వరకు ఉంటుందని పాఠశాల నుండి సినిమా థియేటర్‌కు తీసుకువచ్చి సినిమా తికలించిన తర్వాత తిరిగి వారిని పాఠశాలలో వదిలే విధంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లలను సినిమా థియేటర్‌కు తీసుకు వెళ్లిన తర్వాత పోలీస్ సిబ్బంది ఒకరు, రెవెన్యు సిబ్బంది ఒకరు, ఆర్టిఒ నుండి ఒకరు, మున్సిపాలిటి నుండి ఒకరు సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు ఒకరు పిల్లలతో ఉంటారని వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తిరిగి పాఠశాలకు చేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడీషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, ఏసిపి వెంకట్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఆర్టిఒ కోఆర్డినేటర్ అండాలు, జిల్లా పౌర సంబందాల అధికారి ఖాజా మోయినుద్దిన్ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :**



ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిద ప్రాంతాల నుండి 25 ఫిర్యాదులు అందినట్లు వాటిని సంబంధిత శాఖలకు పరిష్కారం నిమిత్తం అందజేశారు. ప్రజావాణిలో రెవెన్యు శాఖ 3, తహశీల్దార్ 19, డిసిపి 2, జిల్లా పంచాయతీ అధికారి 1 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ విజయకుమారి, పరిపాలన అధికారి నాగేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసుల ద్వారా జాతీయ జెండాల విక్రయం



సర్పంచుకు జాతీయ జెండాను అందజేస్తున్న పోస్టుమాస్టర్..

**ఆలేరు, ఆగస్టు 8 ప్రభాతవార్త**

75 వ స్వాతంత్ర్య దినోత్సవ వ జ్రోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హార్‌గర్ తిరంగా జెండా పథకం కింద దేశంలో ప్రతి ఇం టిపై ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు తిరంగా జెండా ఎగురవేయాలన్న ప్రధాని మోడీ పిలుపుతో గ్రామంలోని ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని ఉద్దేశంతో తపాలా శాఖ వారు తిరంగా జెండాని కేవలం రూ.25లకే అందజేయడం జరుగు తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొలనుపాక తపాలా శాఖ పోస్టు మాస్టర్ శ్రీకాంత్ మొదటి జెండాను సోమవారం సర్పంచు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డికి, పంచాయతీ కార్యదిర్శ సంపత్‌రెడ్డిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోగ శ్రీనివాస్, షమీర్, పాషా తదితరులున్నారు.

## మృతుల కుటంబాలకు 'గోళి 'ఆర్ధిక సహాయం అందజేత



ఆర్ధిక సహాయం అందజేస్తున్న దృశ్యం..

**బీబీనగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన యర్రబోతు సత్తయ్య, సందిగారి నర్సింహాల కుటుంబాలకు జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డిల సహకారంతో బాదిత కుటుంబాల ఒక్కంటికి సమకూర్చిన రూ.5 వేల నగదును సోమవారం కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, ఆల్వ బలవంతరెడ్డి, ఆల్వ వీరారెడ్డి, కుంభం సుభాష్, జెమ్మిగారి మధు, బద్దం అంజయ్య, ఎండి.మస్తాన్, వాకిటి యాదిరెడ్డి, రమేష్, విజయ్, సదానందం, ఉదయ్, హరిబాబు తదితరులున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**బీబీనగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు పిఆర్‌సి తరహా వేతనాలను అందించి డిమాండ్ చేస్తూ సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో హరిశివప్రసాద్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పొట్ట యాదమ్మలు పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు పాశం బాలయ్య, మంద యాదగిరి, బండి మల్లేశం, సిల్వర్ రమేష్, సల్ల భాగ్యమ్మ, బానోతు గోవిందు భారతమ్మ, రత్తని గండయ్య తదితరులున్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకలు ప్రారంభం

**పెద్దఅడిశర్లపల్లి, ఆగష్టు08, ప్రభాతవార్త:**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను తెలంగాణ రాష్ట్రంలోన వాడవాడలా ప్రజలందరు ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించడం జరిగింది. ఈ నెల 08నుండి 22వ వరకు ప్రతి రోజు స్వాతంత్ర్య వజ్రో త్సవాల వేడుకలను తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో జరుపుకోవాలని తెలిపారు, సోమవారం నాడు మండలంలోని గుడిపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, స్థానిక సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని ప్రిన్సిపాల్ మల్లేష్‌లు విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను పట్టుకొని వేడుకలను ప్రారంభించుకున్నారు.

## చైర్మన్ నడికుడికి కుమ్మర్ల ఘన సన్మానం



**నకిరేకల్ ఆగస్టు 8 ప్రభాతవార్త**

ముత్యాలమ్మ గుడి చైర్మన్ గా నియమితులైన నడికుడి వెంకటేశ్వర్లును సోమవారం నకిరేకల్ పట్టణ కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా చైర్మన్ నడికుడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు ఈఅవకాశం కల్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్‌లకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం నుండి కుమ్మర్లకు సహాయసహకారాలు అందించడంలో తన వంతు ప్రయత్నం చేస్తానని, బోనాల పండుగలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు సిలివేరు ప్రభాకర్, ముత్యాలమ్మ గుడి కార్యవర్గ సభ్యులు సాకుంట్ల నర్సింహా, దిమ్మాటి సైదులు, గర్షకోటి జనార్దన్, కుమ్మరి సంఘం నియోజకవర్గ ప్రధానకార్యదర్శి దిమ్మాటి సైదులు ప్రజాపతి, తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల ఆత్మ గౌరవ భవనం ట్రస్ట్ డైరెక్టర్ చేతరాజు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గర్షకోటి సైదులు, గంగాధరి యోగనందం, ఆరూరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, నడికుడి సైదులు, గంగాధరి భద్రయ్య, సాకుంట్ల చలయ్య, విశాఖ, సుగ్రీవులు, యోహాహాదాస్, విరసోములు, ఏరుకొండ వెంకన్న, కంభంపాటి సైదులు, నవీన్, సాకుంట్ల సైదులు, గౌరయ్య, సురేష్, రాజేష్, ప్రశాంత్, జనార్దన్, దశరథ, సైదులు, రామలింగయ్య, వెంకటనర్సు, శ్రీను, బిక్షం, కిరణ్, సోములు, శ్రీను గారు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లిలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



**పెద్దఅడిశర్లపల్లి, ఆగష్టు08, ప్రభాతవార్త:**

మండలంలోని గుడిపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామంలోని గ్రామస్థులందరు కలిసి చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది, దీక్షకు మద్దతుగా కేశంనేనిపల్లి సర్పంచ్ హాజరై మద్దతు ప్రకటించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ వడ్డపల్లి చంద్రారెడ్డి, నారెడ్డి రవిందర్‌రెడ్డి, రుక్మారెడ్డి, రమావత్ తానేష్, వట్టెపు గోవర్ధన్, గజ్జెల రాకేష్ రెడ్డి, గోలి చినరాములు, అచ్చాలు, సైదులు, యాదగిరి, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా

### స్పీకర్‌కు తన రాజీనామా లేఖను సమర్పించినరాజగోపాల్‌రెడ్డి

### వెంటనే ఆమోదం

### మునుగోడు సీటు ఖాళీ అయినట్లు నోటిఫికేషన్ జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు

### ఇక మునుగోడు ఉప ఎన్నిక అనివార్యం

### ఇప్పటి దాక ఒక లెక్క... ఇప్పటి నుండి ఒక లెక్క

### అన్ని రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల ఖరారుపై కసరత్తులు

**మునుగోడు, ఆగస్టు 8 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని కలిసి స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా లేఖను సమర్పించారు. వెంటనే రాజగోపాల్‌రెడ్డి రాజీమానాను స్పీకర్ ఆమోదించారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామాకు ఆమోదం తెలిపినట్లు స్పీకర్ కార్యాలయం అధికారకంగా ప్రకటన విడుదల చేయ డంతో మునుగోడు ఉప ఎన్నిక సమరానికి శంఖం పూరించినట్లు భావించాలి. దీని కి ముందు అసెంబ్లీ రోడ్డులోని గన్‌పార్కు వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. తన రాజీనామా లేఖను మీడియా సమక్షంలో అందరికీ చూపించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అరాచక పాలన సాగుతుందని మండిపడ్డారు. తెలంగాణ సమాజం ఆకలినైనా సహిస్తుంది కానీ ఆత్మగౌరవాన్ని వదిలిపెట్టదన్నారు. కెసిఆర్ చేతిలో ఆత్మగౌరవం బందీ అయిందని కోమటిరెడ్డి విమర్శించారు. మునుగోడు ప్రజలు, తెలంగాణ సమాజం కోసం తన పదవిని త్యాగం చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు స్వార్థం ఉంటే ఉప ఎన్నిక కోరుకోరని, రాజీనామా అనంతరమే మునుగోడు ఉప ఎన్నికపై ప్రజలు మాట్లాడుకుంటున్నారని అన్నారు. రాజీనామా అనగానే కొత్తగా గట్టుప్పల్ మండలం వచ్చిందన్నారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తుటన్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. ఈ యుద్ధం తన కోసం కాదని, మునుగోడు ప్రజల కోసమని వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన భాద్యత ప్రజలపై ఉందన్నారు. కెసిఆర్‌కు సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ తప్ప ఇతరులు కనిపించడం లేదని విమర్శించారు. ఎన్నో ఆశలతో తెలంగాణ వచ్చిందని, తన రాజీనామాతోనైనా సిఎం కెసిఆర్ కళ్లు తెరవాలని హితవు పలికారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చి కెసిఆర్ చేతిలో చిక్కిన తెలంగాణ తల్లికి విముక్తి కలిగించాలని కోరారు. రాజీనామా అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గవర్నర్ తమిళిసై అపాయింట్‌మెంట్ కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన రాజగోపాల్‌రెడ్డి ఈ నెల 21న అమిత్‌షా సమక్షంలో కాషాయ కండువా కప్పుకోనున్న సంగతి తెలిసిందే. ఇప్పటి దాక ఒక లెక్క ఇప్పటి నుండి ఒక లెక్క అన్నట్లు అన్ని రాజకీయ పార్టీలు తమ తమ అభ్యర్థుల ఎంపిక విషయంలో స్పీడ్ పెంచినట్లు సమాచారం.

## చౌటుప్పల్‌లో కొనసాగుతున్న బండి సంజయ్ మహా సంగ్రామ పాదయాత్ర

**చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ నేతృత్వంలో చేపట్టిన మూడో విడత ప్రజా సగ్రామ యాత్ర ఐదో రోజు పాదయాత్ర మునుగోడు నియోజ టకవర్గంలోని చౌటుప్పల్ మండలంలో సోమవారం కొనసాగుతుంది. మండలంలోని మసీదుగూడెం, శేరిల్లా, పెద్దకొండరు, చిన్నకొండూరు గ్రామాల మీదుగా చౌటుప్పల్‌కు చేరుకుంది. మసీదుగూడెంలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కాగా గ్రామానికి చెందిన టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 60 మంది కార్యకర్తలు బండి సంజయ్ సమక్షంలో బిజెపి లో చేరారు. పార్టీ జెండాను ఎగురవేశారు. శేరిల్లాకు చెందిన పలువురు నాయకులు సైతం బిజెపి లో చేరారు. అనంతరం పెద్దకొండూరు గ్రామ శివారులోకి రాగానే సర్పంచు కాయితి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మహిళలు, బిజెపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాదయాత్రకు ఎదురేగి బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును విద్యార్థులతో కలిసి తెలుసుకున్నారు. అనంతరం చిన్నకొండూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు స్థానిక సమస్యలను విన్నవించారు. గ్రామంలో నిరుద్యోగులు అధికంగా ఉన్నారని, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పాదయాత్ర సారధి బండి సంజయ్‌కు వివరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. కరోనా సమయంలో ముందుండి టీకాలు వేసి వైద్యం అందించిన వైద్య సిబ్బందిని అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా బూస్టర్ డోస్ వేసుకుంటున్న మృద్దురాలిని సైతం సన్మానించారు. భోజన విరామం చేసిన అనంతరం చిన్నకొండూరులో సాయంత్రం తిరిగి ప్రారంభమైన బండి సంజయ్ పాదయాత్ర చౌటుప్పల్‌కు చేరుకుని తాళ్లసింగారం చౌరస్తాలోని ఎస్.ఎం.రెడ్డి గార్డెన్స్‌లో రాత్రి బస చేశారు. ఈ పాదయాత్రలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు పాల్వాయి రజని, బండారు శృతి, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ నాయకులు కడగంచి రమేష్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, దోనూరి వీరారెడ్డి, రామనగోని శంకర్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, బండమీది మల్లేశం, జిల్లా నాయకులు దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బాతరాజు సత్యం, మునగాల తిరుపతిరెడ్డి, రిక్కల సుధార్‌రెడ్డి, యాదయ్య, కృష్ణ, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఎడ్ల నవీన్‌రెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్, తేలుకుంట్ల శ్రీకాంత్, దిండు భాస్కర్, మర్రి మహేందర్‌రెడ్డి, వెంకటేశం, కాసుల వెంకటేశం, పోలోజు

## స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనంలో పాల్గొనుటకు కవితల ఆహ్వానం

నల్లగొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆగస్టు 16, 2022 సాయంత్రం కవి సమ్మేళనం నిర్వహించడం జరగుతుందని జిల్లా పౌర సంబందాల అధికారి పి.శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతిలు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనుటకు కవుల నుండి దేశభక్తి పూరితమైన కవితలను ఆహ్వానిస్తున్నామని, కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు తమ కవితలు/పదాలు 20పంక్తులు మించకుండా ఉండాలన్నారు. s ˇవితాంశాము: 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని దేశభక్తి పూరితమైన కవితాంశం స్వాతంత్ర్య ఉద్యమస్పూర్తి, సమరయోధుల త్యాగాలు చాటేలా ఉండాలని, తమ కవితలను 12-8-2022 సాయంత్రం 5.00గంటలలోగా 8919848969మొబైల్ నెంబర్‌కు వాట్సప్ దా ్వరా పంపించాలని తరువాత పంపిన కవితలు పరిగణించబడవు అన్నారు. కవులు తమ కవితలను పంపించేటప్పుడు వాట్సప్‌లో టైప్ చేసి పంపాలి లేదా రాత స్పష్టంగా అర్థం అయ్యేలా ఉండాలి. కవితల ఎంపికలో సీనియర్ కవులతో ఆ ధ్వర్యంలో వేసిన 5గురు సభ్యుల కమిటీదే తుది నిర్ణయమని అన్నారు. ఈ వి షయంలో ఏలాంటి ఉత్తర ప్రత్యూరాలకు తావుండదు. ఎంపిక కాబడిన కవులకు వాట్సప్ ద్వారా గాని ఫోన్ ద్వారా గాని సమాచారం తెలియజేయబడుతుంది. సమాచారం అందిన వారు మాత్రమే తమ కవితలను చదివే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను పండగ వాతావరణంలో నిర్వహించాలి

నల్లగొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:

ఆగస్టు 8 నుండి 22 వరకు నిర్వహించే భారత స్వాతంత్ర్య వ జ్రోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగురవేయాలి. స్వాతంత్ర్యం సాధించుకుని 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అధికారులతో, ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, ఎంపిఓలు, ఎంఈఓలతో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ని ర్వహించి సమీక్షించారు. వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రై వేట్ పాఠశాలలకు చెందిన 5వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులందరికి అ న్ని సినిమా థియేటర్లలో ఈ నెల 9వ తేదీ ఉదయం 10గంటల నుండి మ ధ్యాహ్నం 1.15గంటల వరకు గాంధీ మూవీని ఉచితంగా ప్రదర్శించనున్న దరిమిలా విద్యార్థులు భద్రతకు ఎనలేని ప్రాధాన్యతనిస్తూ అన్ని జాగ్రత్తలు తీ సుకోవాలని హితవు పలికారు. వజ్రోత్సవ వేడుకల శోభ ఉట్టిపడేలా ప్రభుత్వ కా ర్యాలయాలు, విద్యా సంస్థలు , అన్ని ముఖ్య కూడళ్లను అందంగా ముస్తాబు చే యాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.చంద్రశేఖర్, డిఆర్ఓ జగదీశ్వర్‌రెడ్డి, డిఆర్‌డిఓ కాళిందిని, డిపిఓ విష్ణువర్ధన్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తహశీల్దార్‌లు, ఎంఈఓలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మత్స్యసహకార సంఘం ఎన్నికలు

-సత్తా చాటిన పందిరి శ్రీనివాస్ ప్యానెల్

వేములపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:

వేములపల్లి మండల కేంద్రంలోని నియామిత్ ఖాన్ చిన్న చెరువు మత్స్య సహకార సంఘం ఎన్నికలను సోమవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యలయంలో నిర్వహించారు. సహకారశాఖ జిల్లా అసిస్టెంట్ రిజిష్టర్ షేక్ బాజీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి నేతృత్వంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. మత్స్య సహకార సంఘంలో మొత్తం 480మంది సభ్యులకు గాను 9మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా ఇప్పటికే ఇద్దరు సభ్యులు కందుల రమణ, పుట్టల సుజాతలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మిగిలిన ఏడుగురు సభ్యులను ఎన్నుకొనుటకు జరిగిన ఎన్నికల్లో 374మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వేములపల్లి, మాడ్గులపల్లి ఎస్ఐలు డి.రాజు, కంచర్ల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో గెలుపొందిన సభ్యుల నుంచి మంగళవారం అధ్యక్షుడు, ఉపాధ్యాక్షుడు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్నికల అధికారి శివకుమార్, ఏపిఓ శ్యాంకుమార్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తే అంధకారమే

-ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సాగర్లో విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

నాగార్జునసాగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నాగార్జునసాగర్ విద్యుత్ సంస్థ ఉద్యోగులు సోమవారం నాగార్జునసాగర్ జెన్కో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని తీసుకోని ఎడల ఉద్యోగులు అందరం మెరుపు సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల జాతీయ గీతాలాపన

నాగార్జునసాగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:

ఆజాదీకా అమృత మహోత్సవంలో భాగంగా నాగార్జునసాగర్ బిసి గురుకుల కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సోమవారం ఎన్ఎస్ఎస్ చైర్మన్ రజనీకాంత్ ఎన్ఎస్ఎస్ అధికారి కృష్ణల ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయం

నాగార్జునసాగర్ , ఆగస్టు 8 ప్రభాతవార్త:

నాగారు ్జనసాగర్ జలాశయం సోమవారం నాటికి 590 అడుగులకు గాను574.90అడుగులు, టిఎంసిలలో 268.8689కు సమానం. కుడి కాల్వకు 2236క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 2608క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 30,640క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 35,484క్యూసెక్కుల నీటి విడుదల జరుగుతుంది. నాగార్జునసాగర్ జ లాశయానికి శ్రీశైలం నుండి 70,359 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో సాగర్ జలాశయం త్వరలో పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందని డ్యాం అ ధికారులు తెలిపారు.

## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కమిటి అధ్యక్షులుగా శీలం శ్రీనివాస్ ఎన్నిక

హుజూర్‌నగర్ ఆగస్టు 08 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మత ్స్య పారిశ్రామిక సహకార సంఘ కమిటి అధ్యక్షునిగా శీలం శ్రీనివాస్, ప్రధాన కార ్యదర్శిగా చి ంతకాయల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో మత్స ్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల అధికారి బి.రాజేశ్వరి అ ధ ్యక్షతన నూతన కమిటిని ఎన్నుకున్నా రు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా మామిడి నర్సయ్య, కోశాధికారిగా చింతకాయల మల్లయ ్య, కార్యవర్గ సభ్యు లు గా ములకలపల్లి సీతారాములు, ఆతూ ్కరి సత్యం, శీలం వెంకన్న, గోపమ్మ, యశోదలను ఎన్నుకున్నారు. అనం తరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మత్స్య కారి ్మకుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కా ర్యక్రమంలో మామిడి వెంకన్న, ములకల పల్లి సీతయ్య, పిచ్చయ్య, నాే గశ్వరరావు, అప్పారావు, శ్రీను, గోపి తదితరులు పాల్గొనా ్నరు.

## దేశ లౌకికతత్వాన్ని కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

హుజూర్‌నగర్ ఆగస్టు 08 ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచి ్చన నాటి నుండి మతతత్వ ఎజెండా పాలన సాగిస్తూ దేశ భాషల మీద, ఆహార అలవాట్ల మీద ఆంక్షలు విధిస్తూ దేశ లౌకికతత్వాన్ని కాలరాస్తుందని సిపిఎం పట ్టణ కార్యదర్శి నాగారపు పాండు అన్నారు. సోమవారం క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఎక్కడ పాల్గొనకుండా గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం, నేటి మోడీ పాలనలో స్వాత ం త్ర్య పోరాట చరిత్రను వక్రీకరిస్తూ సొ ంత ఎజెండాను ముందుకు తీ సుకు పోతున్నారని అనా ్నరు. మతతత్వాన్ని తప్పించి దేశ సార్వభౌమాధికారాన్ని, లౌకికతత్వాన్ని కాపాడాలని ప్రజలకు పి లుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పో సనబోయిన హుస్సేన్, జక్కుల వెంకటేశ్వర్లు, వీరమల్లు, వెంకన ్న, సోమయ్య, వీరబాబు,సైదులు తదితరులుపాల్గొన్నారు.

## విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాల్సిందే

గుండాల, ఆగస్టు 08 ప్రభాతవార్త :

ఉద్యోగ భద్రతలో భాగంగా విఆర్‌ఏలు చేస్తున్న ఆందోళన సమంజసమైనదే అని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రాంచంద్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.వెంకన్న, జొసెఫ్, సింగారం రాజు, సోమన్న, విఆర్‌ఏల సంఘం ప్రతినిదులు మహబూబ్ అలీ, బాస్కర్, సంజీవ, రాజు, శి వ, సతీష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగమునకు రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు ఆగష్ట్ 08 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న స్వయంభు శివ లింగమునకు శ్రావణ సోమవారం ఏకాదశి సందర్భంగా మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిల్వార్చనలుసప్త హారతులు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార ్యక్రమాలలో ఆలయ చైర్మన్ కమతం సత్యనారాయణ, కార ్యనిర్వహణ అధికారి గుజు ్జల కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర ్మ, శివవిష ్ణువర్ధనశర ్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలోభక్తులు పాల్గొనా ్నరు.

## వైభవంగా సత్యదేవుని వ్రతాలు

మేళ్ళచెరువు ఆగష్ట్ 08 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామిఆలయంలో శ్రావణ సోమవారం ఏకాదశిసందర్భంగా సామూహికశ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు, శ్రీవెంకటేశ్వరునికి పంచామృతాభిషేకములు, అమ్మవార్లకు కుంకుమార ్చనలు, సప్తహారతులు, బ జనలు, పల్లకీసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో న రగిరినాధుని నర్సి ంహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని కమీషనర్‌కు వినతిపత్రం

తిరుమలగిరి ఆగస్టు 08 ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రాల సొంత భవనాలకు మున్సిపాల్టీకేంద్రంలో స్థలం కేటాయించాలని తిరుమలగిరి మున్సిపాల్టీ కమీషనర్ దండు శ్రీనివాస్‌కు అం గన్‌వాడీ సూపర్‌వైజర్ షమీమ్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజే శారు. తిరుమలగిరి మున్సిపాల్టీకేంద్రంలో ఏ ఒక్క సెంటర్‌కు సొంత భవనం లేకపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్నారని, భవన నిరా ్మణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, కవిత, అండాలు, స్వప్న, జో ్యతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గొర్లకు బదులుగా నగదు బదిలీ చేయాలని వినతి

తిరుమలగిరి ఆగస్టు 08 ప్రభాతవార్త

గొర్రెల, మేకల లబ్దిదారులకు నగదు బదిలీ పథకం అమలు చేయాలని గొర్రెల, మేకలపెంపకందార్ల జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్ష, కార్యదర్శులు కడెం లింగయ ్య, చిర్రబోయిన రవి, సహాయ కార్యదర్శి రాజు, నాగరాజు, మల్లేష్, వెంకన్న, సైదులు, వెంకులు, మల్లయ్య, పుల్లయ్య తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మేతంపల్లి ఆగష్ట్ 08 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి ల క్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్ర ్తేక పూజలు నిర్వహి ంచి స్వామివారి కళ్యాణంను తిలకించి తరించారు. అ ర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అ నంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, వి జయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర ్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీఆర్‌ఏల నిరాహార దీక్షలు

తిరుమలగిరి ఆగస్టు 08 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డి మాండ్ చేస్తూ వీఆర్‌ఏల ఆధ్వర్యంలోతహసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తునా ్నరు. ఈ సందర్భంగా సూరా ్యపేట జిల్లాజెఏసి ప్రధాన కార్యదర్శి నాగమల్లేష్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హా మీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెపాక వెంకటయ్య, చింతకా యల సత్తయ్య, పల్లెర్ల వెంకయ్య , లక్ష్మయ ్య, నాగరాజు, ఆగేష్, దే వయ్య, స్వప్న, విఆర్‌ఏలు తదివతరులు పా ల్గొనా ్నరు.

# టిఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం

చింతపల్లి ఆగస్టు 08 ప్రభాతవార్త

ఆదివారం రోడ్డు ప్రమాదానికి గురై మాల్ వెంకటేశ్వరనగర్‌లో పీపుల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తీదేడు గ్రామానికి చెందిన సందె ఏసును టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు దొంతం శేఖర్‌రెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, రమేష్, వి.రవి, నిరంజన్‌గౌడ్, శేఖర్, గంటెల ఆంజనేయులు, ఎస్.గోవర్ధనాచారి, మద్రు రామారావు, పురుషోత్తమ్‌రెడ్డి, రాకేష్, శ్రీను తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి

చింతపల్లి ఆగస్టు 08 ప్రభాతవార్త

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని టిఆర్ఎస్ రా ష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలపరిధిలోని గొల్లపల్లి గ్రామపంచాయితీ పరిధిలో గల విరాట్‌నగర్ సమీ ంలోని హైద్రాబాద్ -నాగార్జునసాగర్ రహదారి వెంట ఉన్న అమ్మవారి గుడి ముందు జడ్‌పిటిసి నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వారు ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీల అభి వృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ్న విధాలుగా కృషి చేస్తుందని, దేవాలయాల అభివృద్ధికి కూడా తెలం గాణ ప్రభుత ్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచా యితీలే అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టే పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు నేడు ప్రతి కుటుంబానికి అం దుతున్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ ఫలాలు టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర ్పంచ్ దార్ల వీరేశం, ఉపసర ్పంచ్ ప్రేమలత, పరమేష్, వీరాచారి, మల్లేష్‌గౌడ్, నరి ్సంహ, శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొనా ్నరు.

## హిందు, ముస్లిం ఐక్యతకు మొహర్రం వేడుకలు

- పలు గ్రామాలలో మొహర్రం వేడుకలు

చింతపల్లి ఆగస్టు 08 ప్రభాతవార్త

చింతపల్లి మండలంలో మొహర్రంను పురస్కరించుకొని పలు గ్రామాలలో ముస్లింలను పీర్లను నిలబెట్టి మొహర్రం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందు, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా గ్రామాలలో పీర్లను నిలబెట్టి మొహర్రం వేడుకలు జరుపుకుంటున్నారు. తీదేడు, నెల్వలపల్లి, చింతపల్లి, కుర్మేడ్, వింజమూరు, కురంపల్లి, పికె.మల్లేపల్లి, కిష్టరాయినిపల్లి, ఎం.మల్లేపల్లి, గొడకొండ్ల తదితర గ్రామాలలో పీర్లను నిలబెట్టి అలావు తీసి ఆట లాడారు. హిందు, ముస్లిం తేడా లేకుండా పీర్లను ఎత్తుకొని పురవీధుల గుండా డప్పు వాయిద్యాలతో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామ గ్రామాన అలావ్ ఆటలు ఆడుతూ సంబరాలు నిర్వహించుకున్నారు. పీర్లను ఎత్తే యువకులు ఉపవాస దీక్షలు చేపట్టి భక్తిని చాటుకుంటున్నారు.

## ఘనంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్ట్ 08 ప్రభాతవార్త

మండలపరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలోని ప్రాథమికోన ్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవాలను గ్రామసర్పంచ్ పత్తిపాటి రమ్య నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటయోధులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ప్రగతి ప్రయాణం కొనసాగించాలని వారి జీవితాలను విద్యార్థులందరు ఆదర్శంగా తీసుకోవాలని, ప్రభుత ్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరు వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శేఖర్, ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ల గోవిందు, రవి కిశోర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం పునర్‌నిర్మాణం

హుజూర్‌నగర్‌రూరల్ ఆగస్టు 08 ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం పునర్‌నిర్మాణం కొరకు సోమవారం పాతదేవాలయాని ్న కూల్చివేశారు. గత రెండు రోజులుగా పాత దేవాలయంలో మూల వనరులను కళాప్రకర్షన కార్యక్ర మాన్ని ఆగమశాస్త్ర పండితులచే వైభవంగా నిర్వహించారు. ఈనెల 21న శంకుస్థాపన ముహూర్తం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు దామోదరాచార్యులు, సర ్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, మంత్రిప్రగడ రామారావు, పుల్లయ్య, బీమిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

పెన్ పహాడ్, ఆగస్ట్ 08, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ధర్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొక రమేష్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, మండల అధ్యక్షులు తూముల సురేష్ రావులు సందర్శించి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన మేడేపల్లి శంకర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోతి గోపాలరావు, కోక హుస్సే న్, సైదులు, స్టాలిన్, లెనిన్, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వైస్ ఎంపీపీ

నాగారం, ఆగస్టు 8, ప్రభాతవార్త:

నాగారం మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు కన్నెబోయిన కృష్ణ తండ్రి కన్నబోయిన లింగయ్య, మండలం పరిధిలోని నాగారం బంగ్లా చెందిన టిఆర్ఎస్ నాయకులు బయ్యం వెంకన్న తండ్రి భయం మల్లయ్య అనారోగ్యంతో సోమవారం వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల మృతుల కుటుంబాలను సందర్శించి చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల్లో పరామర్శించారు. పరామర్శించిన వారిలో గుంతకండ్ల రామచంద్ర రెడ్డి, కడారి యాదవ రెడ్డి, గుండ గాని అంబయ్య , కూరం వెంకన్న,చిప్పలపల్లి సోమయ్య, ఎలుక సైదులు, చిప్పలపల్లి రాములు, దేవరకొండ మురళి తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ అంత్యోదయ కార్డు లను ఇవ్వాలి

ఆలేరు టౌన్, ఆగస్టు 08, ప్రభాతవార్త:

వికలాంగుల అర్హులందరికీ అంత్యోదయ కార్డులను అందజేయాలనీ వికలాంగుల రాష్ట్ర నాయకులు చిరిగే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కోడిడల్ నరేష్‌లు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వికలాంగులు తమ సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, 1వ నుండి 10 లోపు పెన్షన్లు అందజేయాలని, ప్రతి వికలాంగులకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మొదట ప్రాధాన్యత ఇవ్వాలని, రద్దు చేసిన కార్డులను పున ప్రారంభం చేయాలని, యాదాద్రి కొండపైన వికలాంగులకు 30% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, దుకాణాలు 30% కేటాయించాలని వికలాంగులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని, 3016/-రూపాయల పెన్షన్‌ను 6000/- పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంతుల ఎల్లా రెడ్డి, బండ జహంగీర్, పరింగుల యాదగిరి, ఎస్ కే షాబి, దూడల అనిత, చిరుకు రేణుక, రాధా తదితరులు పాల్గొన్నారు.

## వాగులో గల్లంతయిన వ్యక్తి శవం వెలికితీత

తుంగతుర్తి, ఆగస్టు 08, ప్రభాతవార్త:

శనివారం సాయంత్రం అన్నారం గ్రామ పరిధిలో ఉధృతంగా ప్రవహిస్తున్న బంధం వాగును దాట పోయి వాగులో గల్లంతైన అన్నారం గ్రామానికి చెందిన పిట్టల నారాయణ శవాన్ని ఎట్టకేలకు ఎన్ డిఆర్ఎఫ్ బృందాలు సోమవారం వాగు లోగాలించి శవాన్ని వెలికితీశారు. నారాయణ శనివారం సాయంత్రం గేదెలను మేపుకొని వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు కొట్టుకొనిపోయాడు. ఆదివారం తాసిల్దార్ రాంప్రసాద్ ఎస్ఐ డానియల్ వాగులో వెతికిన గల్లంతైన శవం కనపడకపోవడంతో చివరికి ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు విజయవాడ నుండి రప్పించి వాగులో వెతికించి శవాన్ని కనుగొన్నారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డానియల్ తెలిపారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

సూర్యాపేట, ఆగస్టు 08, ప్రభాతవార్త:



జిల్లాలో స్వతంత్ర్య భారత వజ్రోత్స వాలను ఘనంగా నిర్వహించాలని, ఆదిశగా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో స్వతంత్ర్య వజ్రోత్స వాల నిర్వహణ ఏర్పాట్లపై ఏర్పాటు చేసి సమావేశంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్ యస్. మోహన్‌రావులతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇపాల్ రాజు, డీఇ శ్రీనివాస్, ఎడీలు శ్రీనివాస్, వినోద్, ఉదయ్ బాస్కర్, యూనియన్ నాయకులు బాలకృష్ణ, రషీద్, కోటగిరి వెంకటరమణ, రాకేష్, దయాకర్‌రెడ్డి, లింగయ్య, ఇంకా 500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# 38 లక్షల విలువ గల గంజాయి పట్టివేత

ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 9మంది అరెస్ట్

జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్

సూర్యాపేట, ఆగస్టు 08, ప్రభాతవార్త:



జిల్లాలోని వివిధ మండలాలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేసి గంజాయి స్వాదీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గంజాయిని అరికట్టేందుకు రాష్ట్ర డీజీపీ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి నిర్మూలనకై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించడం జరిగింది. సోమవారం జిల్లా కేంద్రంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. మునగాల, పాలకేడు, చిలుకూరు పీఎస్ పరిధిలలో వాహనాలను తనిఖీ చేయగా గంజాయి రవాణా గుర్తించి సుమారు 4క్వింటాల గంజాయి సీజ్ చేయడం ఆయన తెలిపారు. ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 9మంది నిందితులను అరెస్ట్ చేశారు. అంతరాష్ట్ర సరిహద్దు చెక్కుపోస్టు రామపురం వద్ద వాహనాలను తనిఖీ చేయడంతో గంజాయి అక్రమరవాణా మార్గాలు మల్లించి వెళ్తుండడం జరిగిందని అన్నారు. గంజాయి రవాణాకు ఉపయోగిస్తునటువంటి కార్లను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోకి గంజాయి రాకుండా చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిషలు పనిచేస్తుందని తెలిపారు. గంజాయి పట్టుబడి చేయడంలో బాగా పనిచేసినటువంటి పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డులు అందించారు. ఈ సమావేశంలో కోదాడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం, కోదాడ మునగాల సీఐలు ప్రసాద్, ఆంజనేయులు, రాం లింగారెడ్డి, ఎస్ఐలు శ్రీనివాస్, సైదులు, బాలునాయక్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకపోతున్న టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

సూర్యాపేట, ఆగస్టు 08, ప్రభాతవార్త: తెలంగాణలో బీజేపీ పార్టీకి వస్తున్న ప్రజా ఆదరణ చూసి టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓర్వలేకపోతున్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలగాణ రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలకు టీఆర్ఎస్ పార్టీ ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేంద్ర, పట్టణ అధ్యక్షులు ఎండి అజీద్, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వల్దాస్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారంలో యువకుడు మృతి

సూర్యాపేట, ఆగస్టు 08, ప్రభాతవార్త:



ప్రేమ వ్యవహారంలో ఓ యువకున్ని దారుణంగా హత్య చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగింది. సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన చందనబోయిన దిలీప్(20) హైదరాబాద్‌లో ఏసీ రిపేరింగ్ వర్కర్‌గా ప నిచేస్తున్నాడు. వారం రోజుల క్రితం సూర్యాపేటకు వచ్చాడు. దిలీప్‌కు అదే తాళ్లగడ్డ ప్రాంతానికి చెందిన అమ్మాయితో ప్రేమ వ్యవహారం ఉన్నట్లుగా తె లుస్తోంది. గతంలో పలు సార్లు అమ్మాయి అన్నతో దిలీప్‌కు గొడవ జరిగింది. ఈ క్రమంలో నిన్న రాత్రి మాట్లాడుదాం రమ్మని చెప్పి సద్దల చెరువు మినీ ట్యా ంక్ బండ్‌పైకి పిలిచి మద్యం సీసాతో పొడిచి చంపాడు.

## జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

రాజపేట ఆగస్టు 8 ప్రభాతవార్త:

రాజాపేట గ్రామంలో ఉప్పరి చేద్రయ్య మృతి చెందగా వారి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరఫున సోమవారం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్,దాచేపల్లి రాజు, గాండ్ల నర్సింగ రావు,స0గేమ్ మధు, ఎర్రగోకుల వినోద్, చింతం వేణు, గౌట్ రాజు, గోళ్లేన కనుకెయ్య, నర్సింములు, శైలేందర్, నర్సయ్య పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ముగింపు వేడుకలు

యాదగిరిగుట్ట ఆగస్టు 8 ప్రభాతవార్త:

యాదాద్రి బువనగిరి జిల్లా కాచారం( కైలాస పురం)రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం రోజున నిర్వహించే ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ముగింపు కార్యక్రమాలకు ప్రముఖులు హాజరవుతున్నారని రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు వంగపల్లి అంజయ్య స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నారాయణ కళ్యాణం ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, సోమవారం ముగింపు వేడుకలు, శ్రావణ మాసం ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు అని ప్రతి ఒక్కరూ తీర్థ ప్రసాదాలు భోజనాలు స్వీకరించాలని అన్నారు.

# రామలింగంపల్లికి బస్సును యధావిధిగా కొనసాగించాలి

భూదాన్ పోచంపల్లి రూరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త:

దిల్ షుక్ నగర్ నుండి రామలింగం పల్లి గ్రామానికి రాత్రి 9:30కు వచ్చే ఆర్టిసి బస్సును యధావిధిగా కొనసాగించాలని కోరుతూ డిపో మేనేజర్ మహేశ్వరికి సోమవారం నాయకులు వినతి పత్రం సమర్పించారు. దిల్ షుక్ నగర్ నుండి రాత్రి వేళలో వచ్చే బస్సు రద్దు చేయడంతో గ్రామాలకు వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని బస్సులు వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, జగన్, బాలకృష్ణ, ప్రవీణ్,మహేందర్, యాదగిరి, శ్యామల, సౌమ్య,దీపిక, ప్రవళిక, మనీషా,విష్ణు ,తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి ఫౌండేషన్ సాయం

రాజపేట ఆగస్టు 8 ప్రభాతవార్త:

రాజాపేట మధిర గ్రామం (బంటి గూడెం)లో ఉప్పరి చంద్రయ్య అనారోగ్యంతో మరణించగా కుటుంబానికి సోమవారం గొంగిడి ఫౌండేషన్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడపు ఈశ్వరమ్మ శ్రీశైలం, సందిల భాస్కర్ గౌడ్, రేగు సిద్దులు, గొల్లెన రవి, పుల్లం గారి శేషాద్రి, బాబ్జి, గొల్లన బిక్షపతి ,గొల్లెన నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ రవి నాయక్ జన్మదిన వేడుకలు

దేవరకొండ, ఆగస్టు 08, ప్రభాతవార్త:

డాక్టర్ రవి నాయక్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ రవి నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలో సోమవారం వందలాదిమంది అభిమానులతో భారీ ర్యాలీ తీసి అనంతరం స్థానిక సాయి శివ గార్డెన్‌లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ క్రికెట్ మెంబర్ కీర్తి ఆజాద్, మాజీ ఎంపీ సురేందర్ మెవురోలియా, రాహు పౌలు, రోహిత్ పాండే, సుప్రీంకోర్టు చీఫ్ జడ్జి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ రవి నాయక్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని వారు కోరారు. అనంతరం నేషనల్ క్రికెట్ మెంబర్ సూచన మేరకు దేవరకొండ లో ఉన్న 15 క్రికెట్ టీములకు కిట్లను రవి నాయక్ అందజేశారు. అలాగే పట్టణంలో అనాధ ఆశ్రమంలో అన్నదానం ,పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వందలాదిమంది అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి నాయక్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# విద్యుత్ సవరణ చట్టాన్ని నిలిపివేయాలి

భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సమరణ చట్టాన్ని వెంటనే నిలిపివేయాలని ఎస్సి, ఎస్టి విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంఆర్ రవిందర్, బొట్ల రాజేశ్వర్‌లు పేర్కొన్నారు. సోమవారం ఎస్సి,ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సవరణ చట్టం 2022ను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి హరినాథ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సి లివేరు జైపాల్, దొడ్డి యాదగిరి, చౌటుప్పల్ కార్యదర్శి సూర్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి భిక్షపతి, ఆలేరు సబ్ డివిజన్ లీడర్ జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా గాంధీ చిత్ర ప్రదర్శన

భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా 9 నుండి 11వ తేది వరకు 3 రోజులు, 16 నుండి 21వ తేది వరకు 6 రోజులు కలిపి 9 రోజులు విద్యార్థులకు జిల్లాలోని 9 సినిమా హాల్స్‌లో గాంధీపై రూపొందించిన చిత్రాన్ని వీక్షించేందుకు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ రోజు 9610 మంది సినిమా చూసేందుకు పాఠశాల నుండి థియేటర్‌కు తీసుకువచ్చి తిరిగి పాఠశాలలో దింపేందుకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి పట్టణంలోని వసుందర, భద్రాద్రి, వలిగొండలో వెంకటేశ్వరా, బీబీనగర్‌లో రాఘవేంద్ర, చౌటుప్పల్‌లో అంజిరెడ్డి, శ్రీనివాస, యాదగిరిగుట్టలో లక్ష్మి, మోత్కూర్‌లో వెంకటేశ్వరా, రాజపేటలో వంశీకృష్ణ థియేటర్లలో గాంధీ సినిమా ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# కరెంటు షాక్‌తో రెండు గేదెలు మృతి

భూదాన్‌పోచంపల్లి రూరల్, ఆగస్టు 08 ప్రభాతవార్త :

మండలంలోని దోతిగూడెం గ్రామం ముద్దం మల్లేశ్ యాదవ్‌కు చెందిన రెండు గేదెలు కరెంటు షాక్‌తో మృతిచెందాయి. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లింది. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్‌లు పగిళ్ల స్వప్న రాంరెడ్డి, నాయకులు ముద్దం సత్యం డిమాండ్ చేశారు.

# ఘనంగా ర్యాకల జన్మదిన వేడుకలు

భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా తెరాస నాయకులు ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేకులసోమారం సహృదయ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం, అనంతారం గ్రామంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, తాజ్‌పూర్‌లో అంగన్‌వాడి, పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మేడిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కుర్చీలు బహుకరించారు. ఈ సందర్భంగా తాజ్‌పూర్‌లో బారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపిపి కేశవపట్నం రమేష్, అతికం లక్ష్మీనారాయణగౌడ్, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు బాతిక అశోక్, తుమ్మల వెంకట్‌రెడ్డి, కాశపాక నరేష్, జనగాం మహేష్, రాజు, రాసాల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల కాపరులకు దొడ్ల స్థలాలు కేటాయించాలి

భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :

గత 50 సంవత్సరాల క్రితం పోచంపల్లి పట్టణంలో గొర్రెల, మేకల పెంపకందారుల కుటుంబాలు నివసించాయని ఇప్పుడు దొడ్లకు స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దొడ్లకు స్థలాలు కేటాయించాలని జీఎంపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వనితిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దయ్యాల నర్సింహ మాట్లాడుతూ గతంలో ఎన్నోసార్లు వినతిపత్రాలు సమర్పించినా గొర్ల కాపరులకు దొడ్ల స్థలాలు కేటాయించి షెడ్ల నిర్మాణం చేసి నీటితొట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల కావరులు బుచ్చయ్య, ఆరములు, చంద్రయ్య, అయిలయ్య, లింగయ్య, ముత్యాలు, కవుడె అయిలయ్య, గడ్డమీది యాదయ్య, అన్నం మల్లయ్య, గడ్డమీది రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన జాజులను సన్మానించిన బిసి నాయకులు

భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :

అఖిలభారత ఓబిసి జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా బిసి నాయకులు ఘనంగా సన్మానించారు. దేశ రాజధాని డిల్లీలో ఓబిసి మహాసభల్లో భాగంగా డిల్లీలోని ట్యూషన్ క్లబ్‌లో అఖిలభారత ఓబిసి జాతీయ కార్యవర్గ సమావేశానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులైన జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను అఖిలభారత జాతీయ ఓబిసి సంఘాల అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నర్సింహస్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుండు జ్యోతి, రూప్సి, సతీష్, చారి, వరికుప్పల మధు, బండిగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ యాత్ర షెడ్యూల్ విడుదల చేసిన కుంభం

భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :

75 సంవత్సరాల స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 9 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయాలని నిర్ణయించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల గురించి స్వాతంత్ర ఉద్యమం, భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్రపై ప్రజలను చైతన్యం చేస్తూ పాదయాత్ర సాగనుందన్నారు. ఈ నెల 9న పోచంపల్లి, బీబీనగర్, 10న వలిగొండ, 11న మోటకొండూర్, 12న ఆలేరు, యాదగిరిగుట్ట, 13న నారాయణపూర్, చౌటుప్పల్, 14న బేకులసోమారం, భువనగిరి, 15న యాదగిరిగుట్ట, భువనగిరి పట్టణంలో జెండా ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# బతుకమ్మలతో విఆర్‌ఏల నిరసన

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 08 ప్రభాతవార్త :

విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో బతుకమ్మలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షులు కొమ్ము ఊషయ్య, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ విఆర్‌ఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మలతో నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం విఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, భవిష్యత్‌లో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్, కృష్ణ, జ్యోతి, ఆగమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ద్విసప్తాహం వేడుకలు

అడ్డగూడూర్, ఆగస్టు 08 ప్రభాతవార్త :

మండలంలోని మంగమ్మగూడెం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తిచేసుకుంటున్న తరుణంలో భారత వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య ప్రాముఖ్యతను స్వాతంత్ర సమరయోధులను స్మరించికుంటూ జాతీయ పతాకాన్ని గౌరవిస్తూ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రూప తెలిపారు.

## వ్యవసాయానికి 24గంటల జాడ ఏది ...? - సిపిఐ

గరిడేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఎవరు ఇవ్వని విధంగా రైతులకు 24గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవటం తప్ప అమలుకు నోచుకోవడంలేదని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ఆరోపించారు. గరిడేపల్లిలో సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతు రైతులకు నేడు వాస్తవంగా 8నుంచి 9గంటలు మాత్రమే కరెంటు సరఫరా ఇస్తున్నారని తెలిపారు. రాత్రిపూట అసలు కరెంటు ఇవ్వటంలేదని, పగలు ఇచ్చే కరెంటు సరఫరాలో కూడా ప్రతి గంటకు రెండు గంటలకు ఒకసారి ఎల్ఆర్, బ్రేక్‌డౌన్ పేరుతో కట్ చేస్తుండటంతో మడులు పూర్తి స్థాయిలో తడవక వ్యవసాయం ముందుకు సాగడంలేదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవసాయానికి 24గంటలు కరెంటు సరఫరా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్య క్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, ఎల్ల అంజన్‌రెడ్డి, చేవ వెంకన్న, కుందురు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

నల్లగొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ ఉన్న అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ చూపాలని కలెక్టర్ రాహుల్‌శర్మ ఆయాశాఖ అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ వి.చంద్రశేఖర్ విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా , అర్జీలను వెంటనే పరిశీలన జరుపుతూ, ప్రజావాణి సైట్‌లో వివరాలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం కోటేశ్వర్‌రావు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మను మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిశారు.

# యువత స్వశక్తితో ఆర్థికపరిపుష్టి సాధించాలి

గరిడేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

నేటి ఆధునిక సమాజంలో రెప్పపాటులో ప్రపంచాన్ని అరచేతిలో ఉంటున్న టెక్నాలజి కొనసాగుతుందని, ఇలాంటి పరిస్థితులలో నేటి యువత స్వశక్తితో ఆర్థిక పరిపుష్టి సాధించాలని గరిడేపల్లి మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో కొండేటి మహేష్ అనే యువకుడు నూతనంగా ఏర్పాటు చేసిన కూల్‌డ్రింక్స్ దుకాణాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు యువత రాజకీయ,సామాజిక, ఆర్థిక రంగాల్లో ముందుంటు సమాజశ్రేయస్సుకు పాటుపడాలన్నారు. యువత చెడు మార్గాలను వీడి సన్మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి మేళ్లచెర్వు వెంకటరమణ, రామచంద్రాపురం సర్పంచు సుధీర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జోగు అరవిందరెడ్డి, టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాంసైదులు, గ్రామపార్టీ అధ్యక్షులు చామకూరి అంజి, పంగ ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

ఆత్మకూర్(ఎం), ఆగస్టు 08 ప్రభాతవార్త :

మండలంలోని కొరటికల్‌కు చెందిన కోల మోక్షిత్‌కు మంజూరైన రూ.20 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ కోల సత్తయ్య సోమవారం అందజేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిహెచ్ స్వామి, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు దారం అంజనేయులు, కార్యదర్శి సోలిపురం రామిరెడ్డి, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, సుంచు నాగరాజు, సైదులు, చంద్రయ్య, స్వామి తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న విఆర్‌ఏల సమ్మె

అడ్డగూడూర్, ఆగస్టు 08 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు చేపట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా అడ్డగూడూర్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఏలు వంటావార్పు నిర్వహించి తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విఆర్ఏల జేఏసి జిల్లా కన్వీనర్ దాసరి వీరన్న అన్నారు. వారి ఉద్యమానికి స్థానిక మండల కేంద్రంలోని ఎంకె వైన్స్ సిబ్బంది చిప్పలూరి అశోక్ గౌడ్ రూ.2000 ఆర్థిక సహాయాన్ని ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల యాదగిరి, నరేష్, మాధవి, రామనర్సమ్మ, అంజనేయులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నోట్ పుస్తకాలు పంపిణి

ఆత్మకూర్(ఎం), ఆగస్టు 08 ప్రభాతవార్త :

మండలంలోని మొరిపిరాల ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాత చింతపట్ల వినుకర్‌రావు విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామ తిరుమల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ డి.శ్రీధర్, మాజీ సర్పంచ్ పంజాల స్వామి, వార్డు సభ్యులు ముద్దసాని లక్ష్మీనారాయణ, ముద్దసాని శ్రీనివాస్, ఉపాధ్యాయులు అశోక్, కరుణకార్ తదితరులు ఉన్నారు.

## కలకోవలో గ్రామసభ

**మునగాల, ఆగస్టు 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 40 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపకానికి మొదటి విడత గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ కృష్ణానాయక్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, దరఖాస్తుదారులు మద్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు, ఆర్ఐ రాధారెడ్డి, ఎంపిటిసి గన్నా భవాని నర్సింహరావు, ఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న, పంచాయితీ కార్యదర్శి దొంగరి సైదులు, వెంకన్న, వార్డు సభ్యులు మునగలేటి వీరబాబు, బచ్చు శ్రీనివాస్, పనస మహేశ్వరి, కోఆప్షన్ సభ్యులు మండవ చిన్న, పనస వీరయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి

**నడిగూడెం, ఆగస్టు 8 ప్రభాతవార్త**

ఎస్సీల ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్దత కల్పించేందుకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానికంగా చేస్తున్న దీక్షకు రాష్ట్ర మహిళా విహెచ్‌పిఎస్ ఉపాధ్యక్షురాలు రావి స్నేహలత చౌదరి మద్దతు ప్రకటించారు. సోమవారం దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆమె మాట్లాడారు. ఏడు సంవత్సరాలు గడిచినా బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించలేకపోవడం శోచనీయమనా న్నరు. 100 రోజుల్లో ఎబిసిడి వర్గీకరణ చేస్తామని బిజెపి ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున వెంటనే బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టగణుపుల మోషయ్య, పందిటి క్రాంతికుమార్, విహెచ్‌పిఎస్ నాయకులు పేరెల్లి బాబు, వెంకటేశ్వరరావు, దున్నా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 8 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు సోమవారం ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయితీ సిబ్బందికి 11వ పిఆర్‌సిని అమలు చేయాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధనాన్ని రద్దు చేయాలని విన్నవించారు. కారోబార్ బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలన్నారు. రూ. 2 లక్షల భీమా సౌకర్యం కల్పించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని జీవో 4 ప్రకారం పంచాయితీ కార్మికులకు వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ వర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సిహెచ్. నాగరాజు, లింగయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**కోదాడ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

విఆర్ఎల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కోదాడ తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన దీక్ష సోమవారం 15వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా విఆర్ఎల జెఎసి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పే స్కేల్ అమలు జీవో వెంటనే విడుదల చేయాలని, పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు లక్ష్మారెడ్డి, వెంకటేశ్వరరావు, కోటి, రవి, వీరయ్య, నాగమణి, స్నేహ, సునీత, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా పోరాట స్పూర్తితో ఉద్యమాలు

**మునగాల, ఆగస్టు 8 ప్రభాతవార్త**

క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా క్విట్ ఇండియా పోరాట స్పూర్తితో మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్రి శ్రీరాములు అన్నారు. సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్, ఏ ఇతర హిందుత్వ శక్తులకు ఎటువంటి సంబంధం లేదని ఆ ఉద్యమాన్ని దెబ్బతీయడానికి బ్రిటీష్ వలస పాలకులతో చేయి కలిపిన నీచమైన చరిత్ర వారికి ఉందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ధనవంతులకు కట్టబెడుతున్నాడని క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బచ్చులకూర స్వరాజ్యం, ఎస్‌కె సైదా, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, కొండారెడ్డి, బోనాల మంగయ ం య, వీరబోయిన వెంకన్న, బట్టిపల్లి ఉపేందర్, బట్టు నాగయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలు విడుదల

**కోదాడ రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

జేఈఈ మెయిన్స్ ఫలితాలు సోమవారం విడుదల చేయడం జరిగింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి పేర్కొన్నారు. కళాశాలకు చెందిన పి. రోష్ని జాతీయ స్థాయిలో ఓబిసి కేటగిరిలో 2171వ ర్యాంకు, ఎస్‌టి కేటగిరిలో సంజీవనాయక్ 1452, ఈ. భార్గవ్‌రెడ్డి ఈడబ్ల్యుఎస్ కేటగిరిలో 3207 ర్యాంకు, ఓపెన్ కేటగిరిలో ఇందుప్రియ 10598 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, కళాశాల డీన్ ఆర్. రామకృష్ణ, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**పాలకవీడు, ఆగస్టు 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుండ్లపహాడ్ గ్రామ శివారులో సోమవారం అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న నిషేధిత గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ సైదులుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన గుండ్లపహాడ్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా మహారాష్ట్రలోని ఔరంగాబాద్ రిజి స్ట్రేషన్‌కు చెందిన కారులో అక్రమంగా 182 కెజిల నిషేదిత గంజాయిని ఇతర ప్రాంతానికి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా గంజాయిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## విఆర్ఏల సమ్మెకు కాంగ్రెస్ నాయకుల మద్దతు

**అనంతగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త**

విఆర్ఎల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన దీక్ష సోమవారం 15వ రోజుకు చేరింది. సోమవారం విఆర్ఎల సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అసెంబ్లీ వేదికగా ఇచ్చిన హామీలైన పే స్కేల్ అమలు జీవో వెంటనే విడుదల చేయాలని, పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్కు శ్రీనివాసరెడ్డి, కొండపల్లి వాసు, గోపాల్‌రెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, నెల్లూరి వినయ్, మీరా, రామకోటయ్య, గొట్టెముక్కల బాబూరావు, సత్యానందం, విఆర్ఎలు పాల్గొన్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

**నడిగూడెం, ఆగస్టు 8 ప్రభాతవార్త**

మండలంలోని పలు విద్యా సంస్థల్లో సోమవారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్విసప్తాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలల ప్రధాన ద్వారాలకు మామిడి తోరణాలను ఆకర్షణీయంగా అలంకరించారు. ముగ్గులు వేసి పాఠశాలల పరిసరాలను ఆకర్షణీయంగా అలంకరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపధ్యంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మామిడి తోరణాలతో అలంకరించి ముగ్గులు వేశారు. కార్యక్రమ ప్రాముఖ్యతను తెలియజేశారు. మండలంలోని తెల్లబెల్లి, రామాపురం, రామచంద్రాపురం తదితర గ్రామాల్లో వజ్రోత్సవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్గీకరణ సాధించేంత వరకు పోరాటం ఆగదు

**కోదాడ రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

ఎబిసిడి వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే దీక్షలు సోమవారం 20వ రోజు కొనసాగాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంపాటి పుల్లయ్య పాల్గొని దీక్షలో కూర్చునే వారికి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని నేటికీ బిల్లు ప్రవేశపెట్టకుండా మాదిగలను మోసం చేస్తుందన్నారు. బిజెపి బహిరంగ సభలో నిరసన వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులపై ఆర్ఎస్ఎస్, ఎబివిపి నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లేని పక్షంలో తెలంగాణలో బిజెపిని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరిస్తూ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ పల్లెల్లో బిజెపి నాయకులను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రాజు, షేక్ మౌలానా, పుల్లూరి ఏసోబు, కుదుముల శ్రీను, కుక్కల కృష్ణ, జానీ, భూక్యా బాలు, ముల్కలపల్లి నవీన్, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

**మోటకొండూర్, ఆగస్టు 08 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఈ నెల 8వ తేది నుండి 22వ తేది వరకు వివిద కార్యక్రమాలను నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి రోజు పాఠశాలను మామిడి తోరనాలతో అలంకరించి విద్యార్థులకు దేశభక్తి గీతాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపద్యాయులు రఘురాంరెడ్డి, ఉపాద్యాయులు దానయ్య, బాగ్యశ్రీ, కొరటికంటి వినోద్‌కుమార్‌గౌడ్, సత్యనారాయణ, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మునగాల, ఆగస్టు 8 ప్రభాతవార్త**

గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందికి 11వ పిఆర్‌సిని అమలు చేయాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధనాన్ని రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ విధానాన్ని అమలు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని విన్నవించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని, జీవో 4 ప్రకారం పంచాయితీ కార్మికులకు వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ వర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసిమేకల వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, పరశురాములు, మల్సూరు, సుందరయ్య, సైదానాయక్, ముత్తయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా స్పూర్తితో దేశాన్ని కాపాడుదాం

**భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :**

క్విట్ ఇండియా స్పూర్తితో మనువాధుల నుండి భారత రాజ్యాంగాన్ని, భారత దేశాన్ని కాపాడుకుందామని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పేర్కొన్నారు. సిఐటియు అఖిలభారత వ్యవసాయకార్మిక సంఘం జాతీయ కమిటి పిలుపులో భాగంగా క్విట్ ఇండియా డే సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు భారతదేశ స్వాతంత్ర పోరాటంలో ఎలాంటి పాత్రలేని బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు నేడు చరిత్రను వక్రీకరిస్తూ భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నాయన్నారు. ప్రజలంతా క్విట్ ఇండియా స్పూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు మాయ కృష్ణ, కొండాపురం యాదగిరి, పి.కుమార్, సి.ఎల్లయ్య, సిహెచ్ శంకర్, బి.సునిత, పి.శోభ, జి.జ్యోతి, పి.పుష్ప, రవి, అంజయ్య, అండాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు నిర్మించాలి

**గుండాల, ఆగస్టు 08 ప్రభాతవార్త :**

అర్హత కలిగిన లబ్దిదారులందరికీ డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ మండల కమిటి ఆద్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని కల్పించాలని, ఈజిఎస్ పథకంలో పనులు చేసిన కూలీలకు తక్షణమే వేతనాలు చెల్లించాలని, ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లకు యుద్దప్రాతిపధిక మరమత్తు పనులు చేపట్టాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల రాంచంద్రయ్య, నాయకులు పులి నర్సయ్య, రాజు, జోసెఫ్, యే సుబ్, నరముల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవంలో పాల్గొన్న నేతలు

**గుండాల, ఆగస్టు 08 ప్రభాతవార్త :**

75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా సోమవారం హెచ్‌ఐసిసిలో నిర్వహించిన వేడుకలను ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి సారద్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సుదీర్ఘ పోరాటం, ఎంతోమంది యోదుల త్యాగాల వల్ల స్వాతంత్రం వచ్చిందని వారి ఆశయాలను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కోలుకొండ లక్ష్మి, ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటి

**గుండాల, ఆగస్టు 08 ప్రభాతవార్త :**

మండలంలోని వంగాల, అంబాల గ్రామాల్లో బాలల పరిరక్షణ కమిటీల పర్యవేక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పాల అబ్బులు, బాషిరెడ్డి, ప్రధానోపాద్యాయులు నరేష్, వెంకన్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యాక్‌పాష బేగం, ఏఎన్ఎం దేవేంద్ర, ఐసిడెఎస్ టీచర్లు శ్యామల, బాగ్యలక్ష్మి, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమరణ బిల్లును రద్దు చేయాలి

**భువనగిరి, ఆగస్టు 08 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం విద్యువణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని నిర్ణయించినందుకు వ్యతిరేకంగా సోమవారం జిల్లా విద్యుత్ ఉద్యోగులు జెఏసి ఆద్వర్యంలో డివిజన్ ఆఫీస్ ఆవరణలో విధుల బహిష్కరణ, మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసి చైర్మన్ అమర్‌నాథ్ మాట్లాడుతూ ఆపరేషన్ యాదాద్రి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లును నిలిపివేయాలని ఈ బిల్లు వల్ల విద్యుత్ ఉద్యోగులు భవిష్యత్ అందకారమవుతుందని, దీనివల్ల రైతులు, చిన్నస్థాయి పరిశ్రమలు, గృహసబంద విద్యుత్ వినియోగదారులు నష్టాలను ఎదుర్కొంటారన్నారు.

## నేషనల్ అవార్డు ఫర్ బ్రావెరీ దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:

ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్, న్యూఢిల్లీ వారు వివిధ రంగాలలో ప్రతిభ చాటిన బాలలకు, నేషనల్ అవార్డు ఫర్ బ్రావేరీ అవార్డులు ప్రధానం చేయనునట్లు, ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకునే బాలలు ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఐసిసిడబ్ల్యూ.సిఓ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా 15.10.2022వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించవలసిందిగా శ్రీమతి సి.సుభద్ర, జిల్లా సంక్షేమ అధికారిణి, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ, నల్లగొండ గారు తెలిపారు. ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకునే బాలల మార్గదర్శకాలను అనుసరించి సంబందిత పత్రములతో ఆన్‌లైన్ నందు సమర్పించాలని తెలిపారు.

## విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహారించుకోవాలి



ఎస్ఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగుల జెఏసి నాయకులు

నల్లగొండ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ బిల్లు 2022ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ సోమవారం ఎన్‌సిసిఓ ఈఈఈ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎస్ఈ కార్యాలయం ఎదుట జిల్లా విద్యుత్ ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో మహాధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్న విద్యుత్ సంస్కరణ బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంస్థను ప్రైవేట్ పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీని వలన ఉద్యోగుల తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. సంస్థను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని దీని కోసం భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపేట్టందుకు కూడా సంస్థ ఉద్యోగులు ముందు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఉద్యోగుల జెఏసి చైర్మన్ ఎన్.వెంకటయ్య, కన్వీనర్ ఎ.నాగిరెడ్డి, జిల్లా ఎస్ఈ టిఆర్ చంద్రమోహన్, డిఈ ట్రాన్స్‌కో రవికాంత్‌శర్మ, డిఈఓపి విద్యాసాగర్, దేవకుమార్, జెఏసి కంపెనీ నాయకులు ఎం.సురేష్‌కుమార్, నరేష్‌కుమార్, సిహెచ్.రాజు, ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, ఎండి.బషీరోద్దీన్, జె.వెంకన్న, ఎన్‌వి.రావు, మురళీకృష్ణ, ఉదయ్‌కుమార్, సుగుణ, సువర్ణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మా అన్నయ్య చావుకు కారణమైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-ఎస్పికి వినతి

నల్లగొండ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త:



కనగల్ మండలం, బోయనపల్లి గ్రామానికి చెందిన రుద్రాక్షి మదు చావుకు కారణమైన వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుని తమ కుటుంబానికి న్యాయం చేయాలని బోయనపల్లి గ్రామానికి చెందిన రుద్రాక్షి మురళీ, వైఎస్ఆర్టీపి నాయకులు ఫయాజ్‌లు సోమవారం ఎస్పి రేమా రాజేశ్వరీకి వినతిపత్రం అందజేసినట్లు ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 సంవత్సరంలో హైద్రాబాద్‌కు చెందిన కండి రాములు కూతురైన మౌనికతో వివాహం జరిగిందని, వివాహం అనంతరం బతుకుదెరువు కోసం తన అన్న మదు హైద్రాబాద్‌లో జీవనం సాగిస్తున్నా క్రమంలో భార్యభర్తలకు మధ్యన మౌనిక తల్లి, అక్క, అన్న, బావమరుదులు విభేదాలను సృష్టించి తన అన్నను చితకబాదడంతో మనస్థాపానికి గురికావడంతో ఉరివేసుకుని చనిపోయాడని తన మరణానికి కారణమైన వారి పేర్లను రాసిపెట్టిన మరణ వాంగ్మూలం కాపీని కనగల్ ఎస్ఐకి తెలిపిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని, వెంటనే తన అన్న మృతికి కారణమైన అత్త, అక్క, బావమరుదులపైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. విలేకర్ల సమావేశంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపు చోరీ నిందితుల అరెస్టు

## రూ. 9 లక్షల రికవరీ

కోదాడ క్రైమ్, ఆగస్టు 8 ప్రభాతవార్త



పట్టణంలోని బొడ్రాయి బజారులో గల ఆదర్శ్ మెడికల్ షాపు షట్టర్ తాళాలు పగులకొట్టి రూ. 12 లక్షల నగదును దొంగిలించిన దొంగలను సోమవారం పట్టణ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరస్తుల వివరాలను డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి వెల్లడించారు. మెడికల్ షాపు యజమాని మహ్మద్ షరీఫ్ ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. గతంలో మెడికల్ షాపులో పనిచేసిన తోట సాయికిరణ్ అను వ్యక్తి మరి కొంత మందితో కలిసి అట్టి దొంగతనానికి పాల్పడి ఉండవచ్చనే కొంత సమాచారం దర్యాప్తును ముమ్మరం చేశామన్నారు. కాగా తోట సాయికిరణ్ కోసం గాలిస్తుండగా సోమవారం పట్టణానికి చెందిన కంచుకొమ్ముల సాయికిరణ్ ఇంట్లో ఉన్నాడన్న సమాచారంతో అక్కడికి వెళ్లగా అక్కడ తోట సాయికిరణ్‌తో పాటుగా కోదాడ పట్టణానికి చెందిన దీగుంట్ల ఉపేందర్, కంచుకొమ్ముల సాయికిరణ్, కంచుకొమ్ముల సంతోష్‌లు కలిసి ఉండగా వారిని పట్టుకున్నామన్నారు. అట్టి నలుగురితో పాటుగా కంచుకొమ్ముల గణేష్ అనే వ్యక్తి కలిసి విలాసాల కోసం ఇట్టి దొంగతనానికి పాల్పడినట్లుగా నేరస్తులు అంగీకరించినట్లు తెలిపారు. దొంగిలించిన రూ. 12 లక్షలలో నుండి రూ. 3 లక్షలు తమ విలాసాలకు వాడుకోగా మిగిలిన రూ. 9 లక్షలు తమ వద్దనే ఉన్నాయని చెప్పగా వారి వద్ద నుండి రూ. 9 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కంచుకొమ్ముల గణేష్ పరారీలో ఉన్నాడు. కేసు పరిశోధనలో కీలకంగా వ్యవహరించిన కోదాడ పట్టణ సిఐ నరసింహారావు, పట్టణ ఎస్ఐలు రాంబాబు, నాగభూషణరావు, సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

## వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:

జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్, డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో సోమవారం 75వ అజాదికా అమృత్ మహోశ్చవ్‌లో భాగంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ఎస్‌బిఎం (జి) అండ్ డైరెక్టర్, పిఆర్ అండ ఆర్‌డి, యూనిసెఫ్ హైద్రాబాద్ వారి సహకారంతో జిల్లాకు క్రిములు కాదు ఆహారం తినండి అనే క్యాప్షన్‌తో కూడిన 2500పోస్టర్లు జిల్లాకు పంపడం జరిగినది. ఇట్టి పోస్టర్లలో స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించుట కొరకు, అలవాట్లలో మార్పు కొరకు, ఆరోగ్యంపై శ్రద్ధ వహించుటకు, వాతావరణ మార్పులతో వచ్చే రోగులపై అవగాహన కల్పియడం జరిగినది. ఈ పోస్టర్‌లను గ్రామపంచాయితీ కార్యాలయంలో అంటించాలని అధికారులకు సూచించారు. ఇట్టి పోస్టర్లను జిల్లాలో కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్‌డిఓ కాళిందిని, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, డిఈఓ భిక్షపతి, ఎస్‌బిఎం కోఆర్డినేటర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వ్రాత పుస్తకాలు సరఫరా చేయుటకు టెండర్లు

నల్లగొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లాలోని 27కెజిబివిలకు, 1 అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలకు 2022-23 విద్యా సంవత్సరంనకు వ్రాత పుస్తకములు సరఫరా చేయుటకుగాను ఆసక్తి గల సప్లయర్స్ నుండి సీల్డ్ టెండర్లు కోరనైనది. టెండర్ ఫారంలు 8వ తేదీ నుండి 16వ తేదీ మధ్యాహ్నం 1.00గంట వరకు లభించును. సీల్డ్ టెండర్లు సమర్పించుటకు తేదీ 16వ తేదీన సాయంత్రం 5గంటల వరకు జిల్లా విద్యాశాఖాధికారి, ఎక్స్ అఫీషియో, డిపిఓ, ఎస్ఎస్ కార్యాలయం నల్లగొండ నందు సమర్పించాలని ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ ఫారం ధర రూ.5వేలు జిల్లా కలెక్టర్ అండ్ చైర్మన్ ఎస్ఎస్ నల్లగొండ గారి పేరున కెనరా బ్యాంకు, నల్లగొండ నందు చెల్లుబాటు అయ్యే డిడిలు మాత్రమే అంగీకరించబడును. ఇఎండి రూ.20వేలు జిల్లా కలెక్టర్ అండ్ చైర్మన్ ఎస్ఎస్ నల్లగొండ గారి పేరున కెనరా బ్యాంకు నల్లగొండ నందు అయ్యే విధంగా డిడిలు జత చేయవలెను ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరములకు జిల్లా విద్యాశాఖాధికారి అండ్ ఎక్స్‌అఫీషియో, డిపిఓ, ఎస్ఎస్, కార్యాలయం నల్లగొండ నందు సంప్రదించగలరు.

## తపాలా శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నకిరేకల్ ఆగస్టు 8 ప్రభాతవార్త



ఆజాద్ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణ తపాలశాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ పతాకాలను ప్రదర్శిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో పోస్టల్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి ఎస్‌పిఎం పరమేష్ పి.ఏ.కృష్ణ ప్రసాద్ ఎంఓ వేణుశర్మ శంకరయ్య పోస్టల్ సిబ్బంది జిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ సందర్భంగా కేంద్ర ప్రబుత్వం పిలుపుమేరకు ప్రతి ఇంటి పైన జాతీయ పతాకాలను 13, 14,15 తేదీలలో ఎగురవేయాలని ప్రధాని పిలుపునిచ్చారని ఐపిఓ సైదిరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్వీఆర్ స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ కన్నయ్యగౌడ్, డైరెక్టర్ శివరామకృష్ణ, నకిరేకల్ గవర్నమెంట్ హాస్పిటల్ అధికారి శ్రీనాథ్ నాయుడు ,సబ్ ఇన్స్పెక్టర్లు రంగారెడ్డి , శేఖర్ పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల విద్యార్థులకు బియ్యం పంపిణీ



మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

నల్లగొండ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడలోని సూర్యాకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు సోమవారం ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఎండి.అల్లాఉద్దీన్ ఆధ్వర్యంలో 1.50క్వింటాళ్ల బియ్యం, అన్నదానం, పండ్ల పంపిణీని వన్‌టౌన్ సిఐ రౌతు గోపి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ గోపి మాట్లాడుతూ ఫ్రెండ్స్ హెల్పింగ్ స్వచ్ఛంద సంస్థ గత కొన్ని సంవత్సరాల నుండి పట్టణంలో సంస్థలకు, పేదవారికి, విద్యార్థులకు అల్లాఉద్దీన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. మానసిక వికలాంగులకు తోడ్పాటును అందించడం, అనాథలకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ పేద వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, వరలక్ష్మి, రూప, శైలజ,రాజు, దేవేందర్, సంస్థ సభ్యులు అజారోద్దీన్, రాజు, మురళీ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెంల సతీమణీకి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త:



నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెంల వెంకటనారాయణగౌడ్ సతీమణి పుల్లెంల యాదమ్మ హైద్రాబాద్‌లోని హెల్త్‌కేఆర్ ఆసుపత్రిలో సోమవారం తీవ్ర అనారోగ్యంతో మరణించారు. భౌతికదేహాన్ని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానూభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపిపి కరీంపాషా, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు జాన్ శాస్త్రీ తదితరులు ఉన్నారు.